నమస్తే తెలంగాణ
మహబూబ్‌నగర్
నారాయణపేట
3 | మహబూబ్‌నగర్, సోమవారం 21 ఏప్రిల్ 2025 | MAHABUBNAGAR NARAYANPET

తీగలాగితే.. డొంక కదలనున్నదా?

ఊర్కొండపేట గ్యాంగ్‌రేప్ ఘటనపై డీప్‌గా విచారణ

- పోలీసుల కస్టడీలో నిందితులు
- డీఎస్పీ ఆధ్వర్యంలో క్రైం సీన్ రీకన్‌స్ట్రక్షన్
- విచారణలో కొత్త విషయాలు వెలుగుచూసే అవకాశం
- గతంలో ఇలాంటి ఘటనల నేపథ్యంలో పోలీసుల విచారణ

కల్వకుర్తి, ఏప్రిల్ 20: ఊర్కొండపేట గ్యాంగ్ రేప్ ఘటనలో తీగలాగితే డొంక కదలు నుదా అంటే అవుననే సమా ధానాలు వినిపిస్తు న్నాయి. గతంలో కూడా ఇలాంటి దుర్ఘటనలు చోటుచేసుకు న్నా యని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అనుమానాలు వ్యక్తం చేసిన నేపథ్యంలో ఆ దిశగా పోలీసులు విచారణ చేపటినట్లు తెలుస్తున్నది. అందులో భాగంగానే ఊర్కొండ పేట గ్యాంగ్ రేప్ నింది తులను డీఎస్పీ వెంక ట్ేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీసులు కోర్టు అనుమతితో 5రోజుల కస్టడీకి తీసుకు న్నారు. మార్చి 28న ఊర్కొండ పేట అభయాం జేయ స్వామి ఆల యానికి వచ్చిన వివాహితపై ఊర్కొండ పేటకు చెందిన యువకులు సామూ హిక లైంగిక దాడికి పాల్పడ్డారు.నిందితులను గుర్తించి వారిని రిమాండ్‌కు తర లించే వరకు ఎస్పీ గైక్వాడ్ దగ్గరుండి కేసు విచారణను చూసుకున్నారు. కేసును పూర్తి స్థాయిలో విచారించే బాధ్యత కల్వకుర్తి డీఎస్పీ వెంకటేశ్వర్లుకు అప్పగించారు. లైంగిక దాడికి పాల్పడ్డ నిందితులు వివరాలు వెల్లడించడంలో భాగంగా మీడియా సమావేశం ఏర్పాటు చేసిన ఎస్పీ గైక్వాడ్ లైంగిక దాడి కేసును మరింత లోతుగా దర్యాప్తు చేయనున్నట్లు వెల్లడించారు. నిందితులను పోలీస్ కస్టడీకి తీసుకుంటామని, గతంలో ఇలాంటి ఘటనలు జరిగాయనే వార్తల నేప థ్యంలో పూర్తి వివ రాలు వెలికి తీస్తామని ఎస్పీ ప్రెస్‌మీట్‌లో చెప్పారు.

ఎస్పీ డైరెక్షన్‌లో కేసు విచారణ

ఎస్పీ గైక్వాడ్ డైరెక్షన్‌లో కల్వకుర్తి డీఎస్పీ ఆధ్వర్యంలో గ్యాంగ్‌రేప్ కేసుపై ముమ్మర దర్యాప్తు చేప ట్టారు. గ్యాంగ్ రేప్‌కు పాల్పడ్డ నిందితులను కస్టడీలోకి తీసుకునేందుకు కోర్టులో పిటిషన్ వేశారు. కోర్టు సానుకూలంగా స్పందించి నింది తులను 5రోజుల పాటుపోలీస్ కస్టడీకి అప్పగించింది. ఈనెల 18న నింది తులను తమ కస్టడీలోకి తీసుకున్న పోలీసులు పూర్తి భద్రత మధ్య తమ విచారణ ప్రారం భించారు. సాంకేతిక పద్ధతులను అవలంబిస్తూ నిందితుల నుంచి తమకు అవసర మైన సమా చారాన్ని సేకరిస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ నెల 18న నలు గురిని, 19వ తేదీన ముగ్గురు నింది తులను విడివిడిగా విచారిం చారు. విచార ణలో భాగంగా క్రైం సీన్ రీ కన్‌స్ట్రక్షన్ నిర్వహించారు. నిం ది తులను ఒక్కొక్కరి ఘటనకు పాల్పడిన ప్రదేశానికి తీసు కొచ్చి ఏ విధంగా మహిళ సమా చారం తెలుసుకున్నారు. వివాహి తోపాటు వచ్చిన వ్యక్తిపై ఏవిధంగా దాడికి పాల్పడి కట్టేశారు. మద్యం ఎవరు తీసుకొని తెచ్చి ఇచ్చారు. ఎక్కడ మద్యం తాగారు. లైంగిక దాడికి ఏ విధంగా పాల్పడ్డారనే విషయాలపై విచారించారు. అదేవి ధంగా శనివారం మిగిలిన ముగ్గురిని కూడా ఘటనా స్థలానికి తీసుచ్చి వారితో కూడా సీన్ రీ కన్‌స్ట్రక్షన్ చేయించి వివ రాలు సేకరించారు. పోలీసుల విచార ణలో నిందితులు గతంలో కూడా ఇలాంటి ఘటనలకు పాల్పడిన విషయాలను వెల్లడిం చినట్లు సమా చారం. ఊర్కొండపేట గుట్టలు అడ్డాగా ఇలాంటి ఘటనలకు పాల్పడిన వారి సమా చారం కూడా పోలీసులు సేకరిం చినట్లు తెలుస్తుంది.

ఆలయ సమీపంలోని గుట్టలు అడ్డాగా..

ఊర్కొండ పేట అభయాం జేయ స్వామి ఆలయం ఉన్న ప్రదేశాన్ని మహిమ గల శక్తి స్థలమని భక్తులు భావిస్తుంటారు. ఉమ్మడి పాల మూరు జిల్లాలోని భక్తులే కాకుండా హైద రాబాద్, రంగారెడ్డి, నల్ల గొండ జిల్లాల నుంచి భక్తులు స్వామివారి దర్శనానికి వస్తుం టారు. శనివారం రాత్రి నిద్ర చేస్తే మంచి జరు గతుందనే భావనలో చాలామంది భక్తులు అలయం వద్ద నిద్రిస్తుం టారు. ఆల యాని రెండు వైపులా ఎత్తైన గుట్టలతో ప్రకృతి ఆహ్లాదకరంగా ఉంటుంది. కొత్త జంటలు, ప్రేమికులు దేవుని దర్శనం అనంతరం కొండలపైకి ఎక్కి ఏకాంతంగా ఉంటుంటారు. దీన్ని ఆసరాగా తీసుకున్న కొంతమంది యువకులు గ్రూపులుగా ఏర్పడి ఏకాంతంగా ఉన్న జంటల ఫొటోలు తీసి బ్లాక్‌మెయిలింగ్ చేసి డబ్బులు వసూలు చేసేవారని.. డబ్బు వసూలు చేస్తున్నా.. ఈ విషయం బయటకు పొక్కక పోవడంతో సదరు యువకులు గ్రూపులు మరింత చెలరేగారు. లైంగిక దాడికి పాల్పడేంతగా చివరకు వివాహితపై గ్యాంగ్ రేప్ ఘటన బయటకు రావడంతో చాలా విషయాలు బయటకు వస్తు న్నాయి. గతేడాది కల్వకుర్తి మండలంలోని ఒక గ్రామానికి చెందిన జంట గుడికి వచ్చింది, వారు ఏకాంతంగా ఉండగా కొంతమంది వారిని బెదిరించి డబ్బులు వసూలు చేయడమే కాకుండా మహిళతో అసభ్యంగా ప్రవర్తిం చారు. ఈ విషయాన్ని సదరు వ్యక్తి తన స్నేహి తుడికి చెప్పడంతో యువతితో అసభ్యంగా ప్రవర్తించిన యువకులను చితక బాదినట్లు గుస గుసలు వినిపిస్తున్నాయి. గతంలో కూడా ఇంటర్ చదువుతున్న విద్యార్థినీ మెడలోంచి గొలుసు లాక్కుంటే.. విషయం బయటకు పొక్కడంతో కొంతమంది పెద్దలు కలు గజేసుకుని సదరు విద్యార్థిని గొలుసు తిరిగి ఇప్పిం చినట్లు సమా చారం.

పోలీసు కస్టడీలో..

పోలీసుల కస్టడీలో ఉన్న నింది తులు ఏ విషయాలు చెబుతారో.. ఇంకా ఎంత మందికి ఈ ఉచ్చు చుట్టుకుంటుందనే భయంలో ఊర్కొండ మండలంలో కొంత మంది యువకులు భయంతో వణికిపో తున్నారు. గతంలో బ్లాక్ మెయిలింగ్, బలవంతంగా డబ్బులు వసూలు చేయడం, భయపెట్టి లైంగిక దాడులకు పాల్పడటం వంటి ఘటనలకు పాల్పడ్డ విషయాలు బయట చక్కర్లు కొడుతుండడంతో పోలీసులు ఆది శలో ముమ్మరంగా విచారణ జరుపుతున్నారు. ఇదంతా ఇలా ఉంటే గుడిలో పనిచేసే కొంతమంది పూజారులు తమ పబ్బం గడుపుకునేందుకు కొంతమంది యువకులను చేరదీసి వారికి ప్రోత్సహించారని సమాచారం. సదరు యువకులకు ఖర్చులు, మద్యానికి కొంతమంది పూజారులు డబ్బు సమ కూర్చేవారని గ్రామస్తులు చెబుతున్నారు. ఉత్సవాలు జరిగే సమ యంలో పూజారులు ప్రోత్సహిం చిన యువకులు చెలరేగిపోయే వారని గ్రామస్తులు చెబుతున్నారు. యువకుల అండతో పూజారులు ఎవరినైనా బెదిరి స్తారని భక్తులు వాపోతున్నారు. గతంలో ఆలయ ఈవోపై ఒక పూజారి దాడికి పాల్పడ్డారు. సదరు ఈవో కల్వకుర్తి సీఐకి ఫిర్యాదు చేయగా.. పూజారిని సీఐ మందిలించి పంపిం చారు. పూజారులు, యువకుల మధ్య బంధంపై కూడా పోలీసులు వివ రాలు సేకరిస్తున్నట్లు తెలుస్తుంది. పోలీసులు విచారణ ముమ్మరంగా జరు గతున్న నేప థ్యంలో రెండుమూడు గ్రామాల్లోని యువకులు భయం భయంగా గుట్టుచప్పుడు కాకుండా ఉంటున్నారని గ్రామస్తుల నుంచి సమా చారం. ఈ దుస్సం ఘనపై పోలీసుల కస్టడీలో ఉన్న నింది తుల నుంచి సేకరిస్తున్నట్లు సమా చారం.

డేంజర్ జోన్‌వరకు రెస్క్యూ ఆపరేషన్

టన్నెల్‌లో సహాయక చర్యలు చేపడుతున్న సిబ్బంది

అచ్చం పేట, ఏప్రిల్ 20 : దోమలపెంట ఎస్ఎల్‌బీసీలో చిక్కుకున్న మిగిలిన ఆరు గురి కోసం సహా యక చర్యలు కొనసా గతున్నాయి. టన్నెల్‌లో 58రోజులుగా రె స్క్యూ సిబ్బంది మృతదేహాల కోసం అన్వేషణ చేస్తున్నా ఎలాంటి ఆచూకీ లభించలేదు. టన్నెల్‌లో డేంజర్‌జోన్ అంటూ ఏర్పాటు చేసిన డీ-1, డీ-2 ప్రదేశం కంచె వరకు సహాయక పనులు కొనసా గతున్నాయి. అక్కడ టీబీఎంకు సంబంధించిన స్టీల్, ఇసుప పరికరాలు కటింగ్ చేస్తున్నారు. బండ రాళ్లు, స్టీల్ పరిక రాలు కటింగ్ చేసి లోకోట్రైన్ ద్వారా బయటకు తర లిస్తు న్నారు. అయితే డేంజర్ జోన్‌లో ఒకవైపున జాగ్రత్తలు తీసుకుంటూ స్టీల్ కటింగ్ పనులు చేస్తు న్నారు. పై నుంచి సిమెంట్ సెగ్మెట్లు కూలిపడి పోకుండా సపోర్టు పెట్టి జాగ్రత్తలు చేపట్టారు. భారీగా ఊటనీటిని అధిక సామర్థ్యం కలిగిన మోటర్ల ద్వారా డీవాటరింగ్ ప్రక్రియ కొన సాగతుంది. ఎస్కవేటర్లు, మినీ జేసీబీలు పనులు చేస్తున్నాయి. అయితే డేంజర్‌జోన్ పేర్కొన్న చివరి ప్రదేశానికి వెళ్లడం కష్టంగా మారింది.

చిరిగిన గన్నీ బ్యాగులే దిక్కు

- రంధ్రాలతో నేలపాలవుతున్న వడ్లు
- వచ్చిన బ్యాగులే ఇచ్చామంటున్న అధికారులు


గన్నీ బ్యాగులోంచి కిందకు కారుతున్న వడ్లు

మాగనూరు, ఏప్రిల్ 20: మాగనూరు, కృష్ణ మండ లాల్లో వరి ధాన్యం పడిం చిన రైతులకు ఉమ్మడి మండలవ్యాప్తంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నుంచి రైతులకు చిరి గిన బ్యాగులు పంపిణీ చేస్తు న్నారని ఉమ్మడి మండల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. వ్యవ సాయసహకార సంఘం, మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మాగనూర్, నేరడగం, అడవిస త్యారం, మందిపల్లి, చేగుంట, గుడేబల్లూరు, తంగిడిగి, హిందుపూర్, మురహరి దొడ్డిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు దాదాపు 70శాతం చిరి గిన బ్యాగులే పంపిణీ చేయడంతో రైతులు చేసేది లేక కుట్టుకోలేక ధాన్యం నేల పాల వుతున్నా యని ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. ఈ విషయంపై సంబం ధిత అధికారులకు రైతులు పలు మార్లు వివరించినా.. చిరి గిన బ్యాగులు వస్తే మేమేం చేయాలని వచ్చిన బ్యాగులు ఇస్తామని తెగేసి చెబుతున్నట్లు రైతులు ఆరోపిస్తు న్నారు. మాగనూరు మండలం వర్కూరుకు చెందిన కొరి బోయి మారెప్ప దాదాపు 1,400 గన్నీ బ్యాగులు తీసు కొన్న గా.. ఒక్కటంటే ఒక్కటి కూడా సక్రమంగా లేక పోవడంతో సమయం కేటాయించి కుట్టుకున్నామని.. అన్నీ బ్యాగులు కుట్టలేక రంధ్రాలకు గడ్డి పెట్టి వరి ధాన్యం నేల పాలు కాకుండా కా పాడుకున్నామని.. రైస్‌మిల్లుకు తీసుకెళ్లే వరకు చాలా ధాన్యం నేల పాల వుతుందని.. అధికారులు చిరి గిన బ్యాగులిచ్చి రైతులను నానా కష్టాలు పెడుతున్నారని వాపో తున్నారు.

వర్కూరులో గన్నీ బ్యాగులకు రంధ్రా లుఉండడంతో గడ్డి పెడు తున్న రైతు

నాగర్‌కర్నూల్ వ్యవసాయ మార్కెట్‌లో పూర్తిగా తడిసిన మొక్కజొన్నను కుప్పపోస్తున్న రైతు

- నేలకొరిగిన వరి, మొక్కజొన్న పంటలు
- మామిడితోటల్లో రాలిన కాయలు
- పలు చోట్లా తడిసిన ధాన్యం
- రాజోళిలో కూలిన ఇంటి గోడ
- విరిగి పడిన చెట్లు, ఎగిరిపోయిన రేకుల షెడ్లు
- పిడుగుపడి కాడెద్దులు, 25 జీవాలు మృతి
- ఆందోళనలో అన్నదాతలు

గాలివాన బీభత్సం

ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఆదివారం గాలివాన బీభత్సం సృష్టించింది. కొన్ని ప్రాంతాల్లో వడగండ్ల వర్షం కురియడంతో చేతికొచ్చిన పంటలు నేలపాలయ్యాయి. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షానికి వరి, మొక్కజొన్న పంటలు నేల కొరిగాయి. మామిడి తోటల్లో కాయలు రాలిపడ్డాయి. కల్లాలు, రోడ్లు, మార్కెట్‌లో ఆరబోసిన వరి, మొక్కజొన్న, పొగాకు తడిసి ముద్దయ్యాయి. రోడ్డుకు అడ్డంగా చెట్లు విరిగిపడడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. రాజోళి మండల కేంద్రంలో ఓ ఇంటి గోడ కుప్పకూలగా కొన్ని ప్రాంతాల్లో రేకులషెడ్లు, డబ్బాలు గాలి ఎరిగిపడ్డాయి.

– నెట్‌వర్క్, ఏప్రిల్ 20

నాగర్‌కర్నూల్/రూరల్/మానవపాడు/ రాజోళి/ చారకొండ/ఊర్కొండ/అమ్రాబాద్/ మద్దకల్/ కొల్లాపూర్‌రూరల్/బిజినేపల్లి/తిమ్మాజిపేట/ గోపాల్‌పేట/పెద్దమందడి/పాన్‌గల్/తాడూరు, ఏప్రిల్ 20 : నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంతో పాటుమండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం సాయంత్రం గాలివాన బీభత్సం సృష్టించింది. పలు గ్రామాల్లో కోతకోసి నూర్పిడి చేసి రోడ్లపై ఆర బెట్టిన వరి, మొక్కజొన్న ధాన్యం తడిసిముద్దయ్యాయి. జిల్లా కేంద్రానికి సమీపంలో వ్యవ సాయ మార్కెట్‌లో తూకానికి తెచ్చిన ధాన్యం తడిసిపోయింది. చిన్న పాటిగాలితో ప్రారం భమైన వర్షం బీభత్సం సృష్టించింది. మార్కెట్‌లో ఆర బెట్టిన ధాన్యమంతా అకాల వర్షానికి నీటిపా లైంది. మానవ పాడులో మోస్తరు వర్షం కురిసింది. కల్లాల్లో ఆరబో సిన మిరప తడిసి ముద్దయ్యింది. ఆర బోసిన మిరపను టార్పాలిన్ కవర్లతో కప్పేం దుకు రైతులు తీవ్ర ఇబ్బం దులు పడ్డారు. అసలే ధరలేక ఇబ్బందులు పడుతున్న రైతులపై అకాల వర్షం తీరని నష్టం మిగిల్చిందని రైతులు వాపోయారు. రాజోళి మండల కేంద్రంలోని పునరావాస గృహాల్లో భారీగా వీచిన గాలికి ఇంటిగోడ కూలింది. రాజోళి న్యూ ప్లాట్స్‌లో జయరా ములు కుటుంబం అద్దెకు ఉండగా, సాయంత్రం గాలి విపరీతంగా వీయడంతో హఠాత్తుగా వెనా కల గోడ పడిపోయింది. దీంతో కుటుంబీకులు బయటకు పరుగులు తీశారు. పెను ప్రమాదం తప్పింది. కాగా, 2009 వరదల్లో నాటి ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస గృహాలు శిథిలావస్థకు చేరాయని, అధికారులు తగిన చర్యలు తీసు కోవాలని కోరుతున్నారు. చారకొండ మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో ఆదివారం ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. మర్రిపల్లిలో బిట్ల ధర్మారెడ్డికి చెందిన ఎకరం వరిపంట నేల కొరిగింది. అలాగే పలు గ్రామాల్లో వరి, మొక్కజొన్న, జొన్న తదితర పంటలు నెలకొరిగా యని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఊర్కొండ మండలంలోని రాచాలపల్లి, మాధారం, గుడిగాన్‌పల్లిలో ఈదురుగాలులతో పాటు వడగండ్లు పడ్డాయి. చేతికొచ్చిన మొక్కజొన్న పంట నేలమట్టమైంది. అమ్రాబాద్ మండల కేంద్రంలోని జీపీ ఆవర ణలో చెట్లు విరిగి పడ్డాయి. కుమ్మరోనిపల్లి సమీపంలో కోళ్లషెడ్డుపై రేకులు ఎగిరి పోయాయి. రోడ్డు వెంట ఉన్న చెట్లు కరెంట్ తీగలపై విరిగి పడ్డాయి. మద్దకల్ మండలంలోని చిప్పదొడ్డిలో రామన్‌గౌడ్‌కు చెందిన ఎద్దులను పొలం వద్ద గుడి నెలో కట్టేసి ఉంచగా.. పిడుగు పడి అక్కడిక్కడే మృతి చెందాయి. కొల్లాపూర్‌లోని ఇందిరా కాలనీలో ఈదురుగాలులకు చెట్లు విరిగి కరెంట్ తీగలపై పడి విద్యుత్ సర ఫరాకు అంతరాయం కలిగింది. విద్యుత్ అధికారులు చేరు కొని చెట్ల కొమ్మలను తొలగించి విద్యుత్ సరఫరా చేశారు. బిజినేపల్లి తోపాటు మండలంలోని పాలెం, ఖానాపూర్, గుడ్లనర్వ, లింగసానిపలి, వెంకటాపూర్, మంగనూర్, మహదేవుని పేట, వసం తాపూర్ తదితర గ్రామాల్లో ఆదివారం సాయంత్రం ఈదురుగాలులతో కూడిన పెద్దపాటి వర్షం కురిసింది. కోతకొచ్చిన వరి, మొక్కజొన్న పంటలు నేలకు ఒరగడంతో పాటు, కోసి ఆర బెట్టిన మొక్కజొన్న, వరి పంటలు నీటిపాలయ్యాయి. గ్రామాల్లోని ప్రధాన రహదారు లు, ఇండ్ల మధ్యలో పెద్దచెట్లు విరిగిపడ్డాయి. వాహన దారులు తీవ్ర ఇబ్బం దులకు గుర యారు. రేకుల షెడ్లు, డబ్బాలు ధ్వంసమయ్యాయి. పలు గ్రామాల్లో గంటల తరబడి విద్యుత్ సర ఫాలో అంతరాయం ఏర్పడింది. తిమ్మాజిపేట మండలకేంద్రం తోపాటు పలు గ్రామాల్లో ఈదురు గాలులతతో కూడిన వర్షానికి మామిడి రైతుకు అపార నష్టం వాటిల్లింది. మామిడి కాయాలు నేల రాలాయి. ఆవంచలో కోతకు సిద్ధంగా ఉన్న మొక్కజొన్న పంట నేల కొరి గింది. ఆవంచ, బుద్దస ముద్రంలో రోడ్లపై ఆర బోసిన వడ్లు తడిసిపోయాయి. ఇప్పలపల్లిలో 220 కేవీ లైన్ తెగిపడిపోందని, ఆర్సీతండా, ఆవంచ, తిమ్మాజిపేటలో 15 విద్యుత్తంభాలు, 3 సింగిల్ ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్లు పడిపోవడంతో విద్యుత్ సరఫరా నిలిచిపో యింది.గోపాల్ పేటమండలం లక్ష్మీదేవిపల్లికి చెందిన మండ్ల విశ్వనాథం, చాకల్‌పల్లికి చెందిన బోయ రాములు ఆదివారం చాకల్‌పల్లి శివారులో మక్క కొయ్యలు మేపేందుకు తమ గొర్రెలను తీసు కెళ్లారు. సాయంత్రం వర్షం ప్రారంభం కావడంతో విశ్వనాథుకు చెందిన 22, రాములుకు చెందిన 3జీవాలు మృతిచెందాయి. జీవాల విలువ రూ.3లక్షలు ఉంటుందని బాధితులు వాపో యారు. ప్రభుత్వం స్పందించి ఆర్థిక సాయం అందజేయాలని కోరారు. పెద్దమందడి మండలంలోని జంగమ య్యపల్లి, బలిజపల్లి, పామిరెడ్డిపల్లి, దొడగుంటపల్లి, వీరాయపల్లి, చిన్నమందడిలో ఈదురుగాలులతో కూడిన వర్షానికి కల్లాల వద్ద ఆర బెట్టుకున్న వడ్లు తడిసి ముద్దయ్యా. పామిరెడ్డిపల్లిలో 33కేవీ విద్యుత్ స్తంభం విరి గిపడింది. లారీల్లేక కొనుగోలు కేంద్రాల వద్ద తూకాలు చేసిన ధాన్యం బస్తాలు తడిసిపోయాయి. పాన్‌గల్ మండల కేంద్రం తోపాటు బండపల్లి, బుసిరెడ్డిపల్లి, కేతేపల్లి గ్రామాల్లో మామిడి రాలింది. వరి నేలకొరి గింది. తాడూరు మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో భారీ వర్షం కురిసింది. రేకులషెడ్లు ఎగిరిపోయాయి. పంటలన్నీ నేలకొరిగి రైతుకు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి.

తడిసిన మొక్కజొన్నను చూపిస్తున్న రైతు
అమ్రాబాద్ : నేలకొరిగిన విద్యుత్ స్తంభం
రాజోళిలో కూలిన ఇంటిగోడ

నాగర్‌కర్నూల్ మార్కెట్‌లో తడిసిన మొక్కజొన్న

బిజినేపల్లి : రోడ్డుపై విరిగిపడిన చెట్లు

తిమ్మాజిపేట : ఇప్ప లపల్లిలో తెగిన విద్యుత్ తీగలు

పెద్దమందడి : పామి రెడ్డిపల్లిలో విరి గిడిన విద్యుత్ స్తంభం

చారకొండ : మర్రిపల్లిలో నేలకొరిగిన వరి

చాకల్‌పల్లిలో పిడుగుపాటుతో మృతి చెందిన జీవాలు

దొడగుంటపల్లిలో తడిసిన వరి ధాన్యం

తాడూరు : వర్షానికి తడిసిన మొక్కజొన్న

బిజినేపల్లి : రాలిపడిన మామిడికాయలు

ఊర్కొండ : మాధారంలో నేలకొరిగిన మొక్కజొన్న

పాలమూరులో విషాదం

- విద్యుత్ ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం
- అధికారుల నిర్లక్ష్యమే కారణమంటున్న స్థానికులు, కుటుంబ సభ్యులు
- ఇన్వర్టర్ ఫెయిల్ కావడంతోనే ప్రమాదం జరిగిందన్న విద్యుత్ అధికారులు

స్తంభానికి వేలాడుతున్న దాసు మృతదేహం


దాసు (ఫైల్)

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, ఏప్రిల్ 20 : విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్టు నరికి కొమ్మలు కొడుతుండగా అకస్మాత్తుగా విద్యుత్ సరఫరా కావడంతో వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందిన ఘటన జిల్లా కేంద్రంలోని రామ్‌మందిర్ చౌరస్తా సమీపంలో ఆదివారం చోటుచేసుకున్నది. టంకరకు చెందిన దాసు(42) వారం పదిరోజులుగా విద్యు త్శాఖ అధికారులు, సిబ్బంది సూచనల మేరకు మహబూబ్‌నగర్‌లోని పలు ప్రాంతాల్లో విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్లు, కొమ్మలు తొలగిస్తు న్నాడు. ఈ క్రమంలో ఆదివారం ఉదయం రాంమందిర్ చౌరస్తా సమీపంలో విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్టు, కొమ్మలు తొలగిస్తుండగా.. ప్రమాదవ శాత్తు విద్యుత్ సరఫరా కావడంతో దాసు అక్కడికక్కడే దుర్మరణం చెందాడు.

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమే..

ఈ ప్రమాద ఘటనలో విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యమే ప్రధాన కార ణమని స్థానికులు, కుటుంబ సభ్యులు ఆరోపిం చారు. చెట్టు కొట్టే వ్యక్తి విద్యుత్ స్తంభం పైకి ఎలా ఎక్కుతాడని.. ఈ విషయంలో సంబం ధిత అధికారుల అలసత్వం స్పష్టంగా కళ్లకు కడుతుంద న్నారు. చెట్టు కొట్టే ఇంటికి సమీపంలో ఉన్న విద్యుత్ స్తంభానికి రెండు రకాల విద్యుత్ లైన్లు ఉన్నాయని తెలిపారు. ఒక్కదానికే అధికారులు ఎల్‌సీ తీసుకున్నారా..? లేకా రెండు లైన్లకు ఎల్‌సీ తీసుకు న్నారా.? అనే దానిపై స్పష్టత లేదు. కేవలం అధికారులు సమీపంలోని ఇంటి యజమాని ఇన్వర్టర్ ఫెయిల్ అయ్యిందనే కార ణాన్ని మాత్రమే చూపుతున్నా.. పెద్దలైన్ ఎల్‌సీ ఏ సమ యంలో తీసుకున్నారు.? ప్రమాదం జరిగాక ఫోన్ ద్వారా లైన్‌బంద్ చేయిం చారా.? అనేది తెలియాల్సి ఉంది. ఈ విషయంపై విద్యుత్ శాఖ అధికారులు స్పందిస్తూ తాము విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంత రాయం ఉండొద్దనే లక్ష్యంతోనే పట్టణంలో ట్రీక్ టింగ్ కార్యక్రమం 15 రోజులుగా నిర్వహిస్తున్నామని తెలిపారు. రాంమందిర్ వద్ద ఓ వ్యక్తి ఇంటి ఎదుట స్తంభం పక్కనే చెట్టు ఉండంతో ఎల్‌సీ తీసుకుని చెట్టు, కొమ్మలు కొట్టిస్తున్నామన్నారు. ఇంట్లో ఉన్న ఇన్వర్టర్‌కు ఎర్తింగ్ లేక పోకడంతో విద్యుత్ రిటర్న్ కావడంతో ఈ ప్రమాదం జరి గిం దన్నారు. బాధిత కుటుంబ సభ్యులకు శాఖ తర ఫున చట్ట పరిధిలో పరిహారం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రమాద విషయం తెలిసిన మహబూబ్‌నగర్ వన్‌టౌన్ సీఐ అప్పయ్య ఘటనా స్థలానికి చేరుకుని తన సిబ్బందితో వివ రాలు సేకరించారు. భారీ సంఖ్యలో గుమిగూడిన జనాన్ని కంట్రోల్ చేస్తూ అక్కడ్నుంచి డెడ్‌బాడీని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా జనరల్ ఆసుపత్రి(పెద్ద దవాఖాన)కి తర లించారు. బాధిత కుటుంబ సభ్యులు దవా ఖాన వద్ద తమకు న్యాయం చేయాలంటూ ఆందో ళకు దిగారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నట్లు స్థానికులు తెలిపారు.

బైక్‌పేలి యువకుడి మృతి

- మరొకరికి గాయాలు
- మంటల్లో కాలిపోయిన ద్విచక్రవాహనం

వంగూరు, ఏప్రిల్ 20: సడెన్‌గా బైక్‌పై మంటలు రావడంతో ఆపే ప్రయత్నంలో అదుపుతప్పి కింద పడి పోవడంతో ఓ యువకుడు మృతిచెందగా మరో యువకుడికి గాయా లైన ఘటన మండలంలోని శ్రీశైలం రోడ్డుపై వంగూరు గేటు సమీపంలో ఆదివారం తెల్లవారుజామున చోటు చేసుకున్నది. ఎస్సై మహేందర్ కథనం ప్రకారం.. హైదరా బాద్‌లోని మొహిదీపట్నంకు చెందిన జునేద్(30), ఇమ్రాన్ బైక్‌పై అచ్చం పేటకు వస్తుండగా.. వంగూరు గేటు సమీపంలోకి రాగానే బైక్ పేలి మంటల వ్యాపించి కింద పడి పోయారు. బైక్ నడుపుతున్న జునేద్ అక్కడికక్కడే మృతిచెందగా ఇమ్రాన్ స్వల్పగా యాలతో బయటపడ్డాడు. ఇమ్రాన్ అరుస్తుండగా పక్కనే వెళ్తున్న వ్యక్తి జునేద్‌ను పక్కకు గుంజేశాడు. అప్పటికే అతడు మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఎస్సై ఘటనా స్థలికి చేరుకుని పంచనామా నిర్వహించి మృతదేహాన్ని కల్వకుర్తి దవాఖానకు తరలించారు. ఇమ్రాన్‌ను కూడా దవాఖానకు తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

దగ్ధమైన బైక్‌ను పరిశీలిస్తున్న ఎస్సై మహేందర్

గంగారం అడవిలో మరో జింక మృతి

- మొండెం మాయం.. టేకులకుంట వద్ద ప్రత్యక్షమైన తల
- నిద్రావస్థలో అటవీశాఖ అధికారులు

బిజినేపల్లి, ఏప్రిల్ 20: మండలంలోని శాయిన్‌పల్లి శివారు సమీపంలోని గంగారం బీట్‌పరిధి టేకులకుంట అటవీ ప్రాంతంలో ఆదివారం మరో జింక మృతిచెంది కనిపిం చింది. స్థానికుల కథనం ప్రకారం.. కుంట సమీపంలో నిర్మించిన చెక్‌డ్యామ్ వద్ద జింక తల ప్రత్యక్షం కాగా.. మొండెం మాయమైంది. ఈ ఘటనకు సంబం ధించి జింక కుక్కల దాడిలో మృతిచెందిందా.. మరేమైనా ప్రమాదం జరి గిం దాని స్థానికులు అనుమానిస్తు న్నారు. ఫారెస్టు అధికారుల పర్యవేక్షణ లోపంతో ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నా యని స్థానికులు పేర్కొంటున్నారు. నెలరోజుల కిందట మండలంలోని వట్టెం సమీపానికి జింక రావడంతో గమనించి అట వీశాఖ అధికారులకు అప్పగిం చడంతో కింది స్థాయి సిబ్బంది వచ్చి జింకను గంగారం అడవిలో వదిలేశారు. అదేవిధంగా వారం కిందట కీమ్యాతండా సమీపంలో ఓ జింక కుక్కల దాడిలో మృతి చెం దగా, దానిని ఖననం చేయకుండా అటవీశాఖ అధికారులు అటవీ ప్రాంతంలోని బార్డర్ కాల్వలో నిర్లక్ష్యంగా పడేశారు. అంతేకాకుండా మరో జింకను కుక్కలు వెంబడించి దాడి చేస్తుండగా గమనిం చిన స్థానికులు రక్షించారు. అప్పుడు కూడా కింది స్థాయి సిబ్బంది వచ్చేసరికి అప్పటికే కోలుకున్న జింక అడవిలోకి వెళ్లి పోయింది. ఇంతలోనే శాయిన్‌పల్లి